# తొలిసాక్షి
DIGITAL
తెలుగు దిన పత్రిక
www.tolisakshi.com
ఎడిటర్: కున్‌రెడ్డి బాలకోటి రెడ్డి

నల్లగొండ | హైదరాబాద్ | రంగారెడ్డి | epaper.tolisakshi.com | శనివారం 06, డిసెంబర్ 2025 | సంపుటి :1 సంచిక : 57 | పేజీలు : 4 , వెల.2.00




## పవన్ కల్యాణ్ మీద అందుకే ఆ వ్యాఖ్యలు చేశా

2 లో..



## మాది శాంతి మార్గం...

2 లో..

ఉక్రెయిన్ యుద్ధానికి పరిష్కారం దిశగా అడుగులు

ఉక్రెయిన్ యుద్ధానికి శాంతియుత పరిష్కారంపై పుతిన్ కీలక ప్రకటన

శాంతి ప్రతిపాదన వివరాలను భారత్‌తో పంచుకున్న రష్యా

చర్చలు, దౌత్య మార్గాలకే మా మద్దతు అని స్పష్టం చేసిన ప్రధాని మోదీ

పశ్చిమ దేశాల ఆంక్షల నడుమ బలపడుతున్న భారత్-రష్యా బంధం

ఉక్రెయిన్‌లో 'శాంతియుత పరిష్కారం' కోసం రష్యా కృషి చేస్తోందని, అందుకు సంబంధించిన ప్రతిపాదన వివరాలను భారత్‌తో పంచుకున్నామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తెలిపారు. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన సమావేశం అనంతరం ఇరువురు నేతలు సంయుక్త ప్రకటన చేశారు.



## త్వరలో లక్ష ఇళ్లు గృహ ప్రవేశానికి సిద్ధం

- వచ్చే మార్చి నాటికి మూడు లక్షల ఇళ్లకు గృహప్రవేశం
- ఇందిరమ్మ ఇళ్లపై కీలక నిర్ణయం..!
- కేసీఆర్ ప్రభుత్వంలో హౌసింగ్ శాఖ నిర్వీర్యం..
- కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారు..
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

2 లో..





రాష్ట్రంలో మూడు లక్షల ఇందిరమ్మ ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. త్వరలో లక్ష ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధం అవుతాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మూడు లక్షల ఇళ్లకు గృహప్రవేశం పూర్తి అవుతుందని వివరించారు. వచ్చే ఏప్రిల్ నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం అవుతుందని చెప్పుకొచ్చారు. ఇవాళ(శుక్రవారం) తెలంగాణ సచివాలయంలో మీడియాతో మాట్లాడారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. కోర్ అర్బన్ ప్రాంతాల్లో ఇం దిరమ్మ ఇళ్ల కోసం కూడా ప్రణాళిక సిద్ధమైందని వెల్లడించారు.

## హైకోర్టుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షమాపణ

2



## రేవంత్ రెడ్డి ఆదేశిస్తే రాజీనామాకు సిద్ధం

ఎన్నికల్లో పోటీ చేయడం, పోరాడటం తనకు కొత్త కాదని వ్యాఖ్య

ఎమ్మెల్యేల అనర్హత కేసు సుప్రీంకోర్టులో కొనసాగుతోందని వెల్లడి

మరో పదేళ్లు రేవంత్ సీఎంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్న దానం

హైదరాబాద్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే తాను ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన ప్రకటన చేశారు. పార్టీ ఫిరాయింపుల ఫిర్యాదు పై సమాధానం ఇచ్చేందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మరింత గడువు కోరిన కొన్ని రోజులకే ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం



ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేయడం, పోరాడటం తనకు కొత్తేమీ కాదని అన్నారు. తాను ఇప్పటివరకు 11 సార్లు ఎన్నికల బరిలో నిలిచానని గుర్తుచేశారు. ఎమ్మెల్యేల అనర్హత కేసుపై ప్రస్తుతం సుప్రీంకోర్టులో వాదనలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.

## రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్

2

- రూ.130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల
- రూ.26 కోట్లతో నర్సింగ్ కాలేజీ
- నర్సంపేటలో రూ.532 కోట్లతో అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలో పర్యటించి, అభివృద్ధి పనులపై వరాల జల్లు కురిపించారు. ఈరోజు ఆయన రూ.532.24 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన పనులలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, రూ.130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల, రూ.26 కోట్లతో నర్సింగ్ కాలేజీ, పలు రోడ్ల విస్తరణ పనులు ఉన్నాయి.

అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో 'ఇండిగో' గందరగోళం...


2

- ఒక్కరోజే 92 విమానాల రద్దు
- కొనసాగుతున్న ఇండిగో సేవల అంతరాయం
- ఇవాళ ఒక్కరోజే 92 విమాన సర్వీసులను రద్దు చేసిన సంస్థ
- ఎయిర్‌పోర్ట్‌లో ఇండిగో సిబ్బందితో ప్రయాణికుల తీవ్ర వాగ్వాదం
- చిక్కుకుపోయిన అయ్యప్ప భక్తులు... రంగంలోకి దిగిన ఏపీ మంత్రి

శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇండిగో ఎయిర్‌లైన్స్ సేవల రద్దుతో నెలకొన్న గందరగోళం కొనసాగుతోంది. వరుసగా నాలుగో రోజైన శుక్రవారం కూడా ఇండిగో ఏకంగా 92 విమానాలను రద్దు చేయడంతో వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఎయిర్ పోర్ట్ ప్రతినిధి వెల్లడించిన వివరాల ప్రకారం.. రద్దు చేసిన విమానాల్లో 43 రాకపోకలు, 49 బయలుదేరే సర్వీసులు ఉన్నాయి.



2



## హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో విచారణ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ

## ఈశ్వర్ మరణానికి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ కారణం: కేటీఆర్ ఆరోపణ

వార్త 2లో



# త్వరలో లక్ష ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధం

వచ్చే మార్చి నాటికి మూడు

లక్షల ఇళ్లకు గృహప్రవేశం

ఇందిరమ్మ ఇళ్లపై కీలక నిర్ణయం..!

కేసీఆర్ ప్రభుత్వంలో హౌసింగ్ శాఖ నిర్వీర్యం..

కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారు..

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

హైదరాబాద్, (తొలిసాక్షి)

రాష్ట్రంలో మూడు లక్షల ఇందిరమ్మ ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. త్వరలో లక్ష ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధం అవుతాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మూడు లక్షల ఇళ్లకు గృహప్రవేశం పూర్తి అవుతుందని వివరించారు. వచ్చే ఏప్రిల్ నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం అవుతుందని చెప్పుకొచ్చారు. ఇవాళ(శుక్రవారం) తెలంగాణ సచివాలయంలో మీడియాతో మాట్లాడారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. కోర్ అర్బన్ ప్రాంతాల్లో ఇం దిరమ్మ ఇళ్ల కోసం కూడా ప్రణాళిక సిద్ధమైందని వెల్లడించారు. గ్రౌండ్ ప్లస్ ఫోర్ బిల్డింగ్ నిర్మించి పేదలకు ఇచ్చే ప్రణాళికలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. త్వరలో అర్బన్ ప్రణాళిక ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఓ ఆర్ ఆర్‌కు ఆనుకుని నలువైపులా ఉన్న స్థలాల్లో ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఒక్కో చోట 10వేల ఇళ్లు నిర్మించి నో ప్రాఫిట్, నో లాస్ కింద మధ్యతరగతి ప్రజలకు ఇస్తామని వివరించారు. గ్లోబల్ సమ్మిట్‌లో ప్రణాళికలు ప్రకటిస్తామని పేర్కొన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

## కేసీఆర్ ప్రభుత్వంలో హౌసింగ్ శాఖ నిర్వీర్యం..

గత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ శాఖను నిర్వీర్యం చేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ శాఖను తిరిగి తాము బలోపేతం చేశామని వివరించారు. గతంలో నిర్మించి మధ్యలో వదిలేసిన ఇళ్లకు కూడా ఇందిరమ్మ పథకం వర్తింపజేయాలని తాము ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు. రూరల్‌లో, అర్బన్‌లో ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు కూడా త్వరలో శుభవార్త చెబుతామని పేర్కొన్నారు. ఒక విడతలోనే ఇళ్లు ఇచ్చి తాము చేతులు దులుపుకోమని చెప్పుకొచ్చారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

## కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారు..

హిల్ట్‌పాలసీపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. హిల్ట్ పాలసీపై కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ అధికారంలోకి వస్తే హిల్ట్ పాలసీ రద్దు చేస్తామని అంటున్నారని... నోటికొచ్చినట్లుగా కేటీఆర్ మాట్లాడటం సరికాదని హితవు పలికారు. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని.. వారి హయాంలో ఇష్టం వచ్చినట్లుగా చేశారని ఫైర్ అయ్యారు. తమ ప్రభుత్వం చాలా వినూత్న నిర్ణయాలు తీసుకుంటుందని.. కేసీఆర్ హయాంలో లాగా తాము చేయమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

# మాది శాంతి మార్గం... మోదీ..

ఉక్రెయిన్ యుద్ధానికి పరిష్కారం దిశగా అడుగులు

ఉక్రెయిన్ యుద్ధానికి శాంతియుత పరిష్కారంపై పుతిన్ కీలక ప్రకటన

శాంతి ప్రతిపాదన వివరాలను భారత్‌తో పంచుకున్న రష్యా

చర్చలు, దౌత్య మార్గాలకే మా మద్దతు అని స్పష్టం చేసిన ప్రధాని మోదీ

పశ్చిమ దేశాల ఆంక్షల నడుమ బలపడుతున్న భారత్-రష్యా బంధం



హైదరాబాద్, (తొలిసాక్షి)

ఉక్రెయిన్‌లో 'శాంతియుత పరిష్కారం' కోసం రష్యా కృషి చేస్తోందని, అందుకు సంబంధించిన ప్రతిపాదన వివరాలను భారత్‌తో పంచుకున్నామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తెలిపారు. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన సమావేశం అనంతరం ఇరువురు నేతలు సంయుక్త ప్రకటన చేశారు. సైనిక ఘర్షణ కాకుండా చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే సమస్యకు పరిష్కారం లభించాలని భారత్ కోరుకుంటున్నట్లు ప్రధాని మోదీ ఈ సందర్భంగా పునరు ద్ఘాటించారు. శుక్రవారం ఉదయం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో పుతిన్, మోదీ భేటీ అయ్యారు. రెండు రోజుల పర్యటన కోసం గురువారమే భారత్‌కు చేరుకున్న పుతిన్‌కు ప్రధాని మోదీ ఆత్మీయ ఆలింగనంతో ఘనస్వాగతం పలికారు. పుతిన్ తన ప్రత్యేక సాయుధ కారు 'ఆరస్ సెనెట్'ను కాదని, ప్రధాని మోదీ వ్యక్తిగత వాహనంలో ప్రయాణించడం వారి మధ్య ఉన్న బలమైన స్నేహబంధానికి నిదర్శనమని విశ్లేషకులు చెబుతున్నారు. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమ దేశాలు ఈ పర్యటనను నిశితంగా గమనిస్తున్నాయి. భారత్ రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవడంపై అమెరికా వంటి దేశాలు ఆంక్షలు విధిస్తున్నా, భారత్ తన వాణిజ్యాన్ని కొనసాగిస్తోంది. అమెరికా కూడా తమ దేశం నుంచి అణు ఇంధనాన్ని కొనుగోలు చేస్తోందని పుతిన్ గుర్తుచేశారు. "వారు మా నుంచి ఇంధనం కొనగలిగినప్పుడు, భారత్ ఎందుకు కొనకూడదు?" అని ఆయన ప్రశ్నించారు. ఈ పర్యటనలో భాగంగా రక్షణ సంబంధాలను బలోపేతం చేయడం, బయటి ఒత్తిళ్ల నుంచి ఇరు దేశాల వాణిజ్యాన్ని కాపాడుకోవడం, స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ల రంగంలో సహకారం వంటి అంశాలపై ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో 'ఇండిగో' గందరగోళం...

ఒక్కరోజే 92 విమానాల రద్దు

కొనసాగుతున్న ఇండిగో సేవల అంతరాయం

ఇవాళ ఒక్కరోజే 92 విమాన సర్వీసులను రద్దు చేసిన సంస్థ

ఎయిర్‌పోర్ట్‌లో ఇండిగో సిబ్బందితో ప్రయాణికుల తీవ్ర వాగ్వాదం

చిక్కుకుపోయిన అయ్యప్ప భక్తులు... రంగంలోకి దిగిన ఏపీ మంత్రి

హైదరాబాద్, (తొలిసాక్షి)

శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇండిగో ఎయిర్‌లైన్స్ సేవల రద్దుతో నెలకొన్న గందరగోళం కొనసాగుతోంది. వరుసగా నాలుగో రోజైన శుక్రవారం కూడా ఇండిగో ఏకంగా 92 విమానాలను రద్దు చేయడంతో వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఎయిర్‌పోర్ట్ ప్రతినిధి వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈరోజు రద్దు చేసిన విమానాల్లో 43 రాకపోకలు, 49 బయలుదేరే సర్వీసులు ఉన్నాయి. గత నాలుగు రోజుల్లో ఇంత పెద్ద సంఖ్యలో విమానాలు రద్దు కావడం ఇదే తొలిసారి. నిన్న 74 విమానాలను రద్దు చేసిన ఇండిగో, ఈ నెల 2 నుంచి ఇప్పటివరకు మొత్తం 220 సర్వీసులను నిలిపివేసింది. ఈ వరుస రద్దులతో విసిగిపోయిన ప్రయాణికులు టెర్మినల్ భవనంలో ఆందోళనకు దిగారు. ఇండిగో సిబ్బందితో తీవ్ర వాగ్వాదానికి దిగి, తమ ప్రశ్నలకు సమాధానం చెప్పాలంటూ నిలదీశారు. చెక్-ఇన్ ప్రక్రియ పూర్తయ్యాక విమానాలను రద్దు చేస్తున్నారని కొందరు ప్రయాణికులు ఆరోపించారు. సిబ్బంది అందుబాటులో లేనప్పుడు విమానాలను ఎందుకు షెడ్యూల్ చేస్తున్నారని ప్రశ్నిస్తూ, "షేమ్ షేమ్" అంటూ నినాదాలు చేశారు. ముఖ్యంగా కొచ్చి వెళ్లాల్సిన విమానాలు రద్దు కావడంతో అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో ఎయిర్‌పోర్ట్‌లో చిక్కుకుపోయారు. వారు "స్వామియే శరణం అయ్యప్ప" అంటూ నినాదాలతో తమ నిరసనను వ్యక్తం చేశారు. అదే సమయంలో విజయవాడ వెళ్లేందుకు వచ్చిన ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి, అయ్యప్ప భక్తుల సమస్యపై స్పందించారు. ఆయన వెంటనే కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో ఫోన్‌లో మాట్లాడి, ప్రత్యేక విమానం ఏర్పాటు చేయాలని కోరారు. అయితే, తన విమానాన్ని అందుకోలేకపోయిన మంత్రి పార్థసారథి, చివరకు రోడ్డు మార్గంలో విజయవాడకు బయలుదేరి వెళ్లారు. మరోవైపు విశాఖపట్నం విమానాశ్రయంలో కూడా 8 ఇండిగో విమానాలు రద్దయ్యాయి. చెన్నై, బెంగళూరు, అహ్మదాబాద్ వంటి నగరాలకు సర్వీసులు నిలిచిపోవడంతో అక్కడ కూడా ప్రయాణికులు నిరసన తెలిపారు. ఈ పరిణామాలపై ఇండిగో సంస్థ స్పందిస్తూ.. సాంకేతిక లోపాలు, శీతాకాలం కారణంగా షెడ్యూళ్లలో మార్పులు, వాతావరణ సమస్యలు, విమాన రాకపోకల్లో రద్దీ, సిబ్బంది విమాన డ్యూటీ సమయాలపై కొత్త నిబంధనల అమలు వంటి అనేక కారణాల వల్ల ఈ అంతరాయం ఏర్పడిందని వివరణ ఇచ్చింది. ప్రయాణికులు ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరే ముందు తమ విమాన స్థితిని తెలుసుకోవాలని ఆర్‌జీఐఏ అధికారులు సూచించారు.

# హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో విచారణ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ

హైదరాబాద్, (తొలిసాక్షి)

: హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. హిల్ట్ పాలసీపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిటిషన్లు దాఖలు చేశారు. 9,292 ఎకరాల భూ కేటాయింపుల విషయంలో రూపొందించిన జీఓ నిబంధనలకు విరుద్ధంగా ఉందని హైకోర్టుకు ఆయన తెలిపారు. దీనిపై సీబీఐ లేదా ఈడీ దర్యాప్తు చేయించాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు ఉన్న రికార్డులను సీజ్ చేసి ఫోరెన్సిక్ ఆడిట్ చేయించాలని కోర్టుకు విన్నవించారు. పిటిషనర్ వాదనలు విన్న ధర్మాసనం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. వెంటనే రిప్లై ÷ల్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 29వ తేదీకి వాయిదా వేసింది హైకోర్టు.

# హైకోర్టుకు హైడ్ర కమిషనర్ రంగనాథ్ క్షమాపణ

హైదరాబాద్, (తొలిసాక్షి)

హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలంగాణ హైకోర్టుకు హాజరై క్షమాపణ చెప్పారు. బతుకమ్మకుంట కేసు విచారణలో భాగంగా ఆయన హాజరయ్యారు. ఈ కేసులో హైడ్రాపై ఎ.సుధాకర్‌రెడ్డి అనే వ్యక్తి కోర్టు ధిక్కరణ పిటిషన్ వేశారు. ఈక్రమంలో న్యాయస్థానం ఆదేశాలతో రంగనాథ్ శుక్రవారం కోర్టుకు వచ్చారు. గతంలోనే హాజరు కావాల్సి ఉండగా హాజరు కాలేదు. దీంతో హైకోర్టు తీవ్రంగా పరిగణించి ఆదేశాలు జారీచేసింది. దీంతో ఆయన హాజరయ్యారు. హైదరాబాద్ బతుకమ్మకుంట పరిధిలోని ప్రైవేటు స్థలానికి సంబంధించి యథాతథస్థితిని కొనసాగించాలని జూన్ 12న ఇచ్చిన ఉత్తర్వులను ఉల్లంఘించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలంటూ సుధాకర్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అక్టోబరు 31న విచారించిన హైకోర్టు.. కోర్టు ధిక్కరణ చర్యలు ఎందుకు తీసుకోరాదో నవంబరు 27న వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలంటూ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. అయితే బాచుపల్లిలో అత్యవసర పనులు ఉన్నందున హాజరుకాలేకపోతున్నానని.. మినహాయింపు కోరుతూ రంగనాథ్ మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ మౌసమీ భట్టాచార్య, జస్టిస్ బి.ఆర్.మధుసూదన్‌రావులతో కూడిన ధర్మాసనం నవంబర్ 27న విచారణ చేపట్టింది. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది స్వరూప్ ఊరిళ్ల వాదనలు వినిపిస్తూ తప్పనిసరి అధికారిక విధులతోపాటు, తన హాజరుతో కోర్టును ఇబ్బంది పెట్టరాదన్న కారణంగా మినహాయింపు కోరుతున్నారనగా ధర్మాసనం తీవ్రంగా స్పందిస్తూ ఆయన కోర్టు పట్ల చూపిన దయకు అభినందనలు తెలియజేస్తున్నామని వ్యాఖ్యానించింది. కోర్టు తలచుకుంటే ధిక్కరణను ఎదుర్కొంటున్న కమిషనర్‌ను ఉదయం నుంచి సాయంత్రం వరకు కోర్టులో నిలబెట్టగలదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించింది. హాజరు మినహాయింపునకు నిరాకరిస్తూ కమిషనర్ దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌ను కొట్టివేసింది. ఈక్రమంలో శుక్రవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ తాజాగా హైకోర్టు ఎదుట హాజరై క్షమాపణలు చెప్పారు.

# రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్

రూ.130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల

రూ.26 కోట్లతో నర్సింగ్ కాలేజీ

నర్సంపేటలో రూ.532 కోట్లతో అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన

హైదరాబాద్, (తొలిసాక్షి)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలో పర్యటించి, అభివ ృద్ధి పనులపై వరాల జల్లు కురిపించారు. ఈరోజు ఆయన రూ.532.24 కోట్ల విలువైన పలు అభివ ృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన పనులలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, రూ.130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల, రూ.26 కోట్లతో నర్సింగ్ కాలేజీ, పలు రోడ్ల విస్తరణ పనులు ఉన్నాయి. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నేతలు ఫాంహౌస్‌లు కట్టుకున్నారు, విమానాలు కొన్నారు కానీ, ఉద్యమగడ్డ వరంగల్‌కు ఏమీ చేయలేదు. వారు ఆస్తులు సంపాదించుకున్నారు తప్ప ఈ ప్రాంత అభివ ృద్ధిని గాలికొదిలేశారు" అని ఆయన మండిపడ్డారు.తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటోందని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతు రుణమాఫీని విజయవంతంగా పూర్తి చేశామని, రాష్ట్రవ్యాప్తంగా 3 కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల పేరుతో కేసీఆర్ పేదలను మోసం చేశారని, తాము పేదల ఆత్మగౌరవం నిలబెట్టేందుకు 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తున్నామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌కు దీటుగా వరంగల్‌ను అభివ ృద్ధి చేస్తామని సీఎం స్పష్టం చేశారు. మార్చి 31 లోగా వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్‌ను ప్రారంభిస్తామని, ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ డ్రైనేజీ వ్యవస్థను కూడా నిర్మిస్తామని ప్రకటించారు.



# పవన్ కల్యాణ్ మీద అందుకే ఆ వ్యాఖ్యలు చేశా

ఉండవల్లిలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

అప్పటి పరిస్థితిని బట్టి పవన్ కల్యాణ్ మీద మాట్లాడానని వెల్లడి

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు చంద్రబాబును ఆహ్వానించేందుకు ఉండవల్లికి వెళ్లిన మంత్రి

చంద్రబాబు విజన్ 2020కి ప్రతిరూపమే హైదరాబాద్ అని కితాబు

హైదరాబాద్, (తొలిసాక్షి)

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మీద తాను ఇటీవల చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. కోనసీమ పచ్చదనానికి తెలంగాణ నాయకుల దిష్టి తగిలిందని ఇటీవల పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంటనే క్షమాపణలు చెప్పాలని, లేదంటే ఆయన సినిమాలను తెలంగాణలో ఆడనివ్వమని మండిపడ్డారు.హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించేందుకు మంత్రి కోమటిరెడ్డి ఏపీకి వెళ్లారు. ఉండవల్లిలోని ముఖ్య మంత్రి క్యాంపు కార్యాలయానికి ఆయన వచ్చారు. ఈ సందరరేగా కోమటిరెడ్డి మాట్లాడుతూ, పవన్ కల్యాణ్‌పై అప్పటి పరిస్థితుల మేరకు అలా మాట్లాడానని అన్నారు. ఇప్పుడు చంద్రబాబును ఆహ్వానించడానికి వచ్చానని వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాలు కలిసి ఉండాలని, ఇదే స్నేహం కొనసాగాలని ఆకాంక్షించారు. చంద్రబాబు విజన్ 2020 అభివ ృద్ధికి ప్రతిరూపమే హైదరాబాద్ అని తెలిపారు. ఇప్పుడు చంద్రబాబు విజన్‌కు తగినట్టు అమరావతి ఫ్యూచరిస్టిక్ క్యాపిటల్‌గా అభివ ృద్ధి చెందుతోందని అన్నారు.

# ఈశ్వర్ మరణానికి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ కారణం: కేటీఆర్ ఆరోపణ

బీసీ రిజర్వేషన్ల పేరిట రేవంత్ రెడ్డి దారుణ మోసం చేశారన్న కేటీఆర్

బీసీ రిజర్వేషన్ల విషయంలో ఇచ్చిన హామీకు కాంగ్రెస్ తూట్లు పొడిచిందని విమర్శ

శ్రీసాయి ఈశ్వర్ కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్


హైదరాబాద్, (తొలిసాక్షి)

శ్రీసాయి ఈశ్వర్ మ ృతికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన దారుణ మోసానికి ఈశ్వర్ నిండు ప్రాణం బలైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి మోసం చేసిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని తట్టుకోలేక శ్రీసాయి ఈశ్వర్ ఆత్మహత్య చేసుకున్నాడని ఆయన ఆరోపించారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కేవలం 17 శాతానికి కుదించడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు.ఇది ముమ్మాటికీ ప్రభుత్వం చేసిన హత్యే అని ఆయన విమర్శించారు. కులగణన మొదలు న్యాయస్థానాల్లో నిలబడని జీవోల వరకు కాంగ్రెస్ ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా కామారెడ్డి డిక్లరేషన్‌కు సమాధి కట్టిందని కేటీఆర్ అన్నారు. శ్రీసాయి ఈశ్వర్ కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షలు పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

తొలిసాక్షి DIGITAL
www.tolisakshi.com
తెలుగు దిన పత్రిక
ఎడిటర్: కున్‌రెడ్డి బాలకోటి రెడ్డి
నల్గొండ | హైదరాబాద్ | రంగా రెడి వెల రూ. 2-00 పేజీలు 4 epaper.tolisakshi.com సంచిక - 1 గురువారం తేది. 02-10-2025

# సినిమా
CINEMA





## ప్రభాస్‌పై మనసు పారేసుకున్న నేషనల్ క్రష్..
### ఉత్సాహంగా ఎదురు చూస్తున్నానంటూ కామెంట్

టాలీవుడ్‌కి 'ఛలో' సినిమాతో ఎంట్రీ ఇచ్చి నేషనల్ క్రష్‌గా మారిన రష్మిక మందానా ఇప్పుడు వరుస సినిమాలతో ప్రేక్షకులని అలరిస్తుంది. సౌత్ నుంచి బాలీవుడ్ వరకు తన అందం, నటన, చిలిపితనంతో అభిమానులను అలరిస్తున్న రష్మిక తన తాజా చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' ప్రమోషన్లలో బిజీగా ఉంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా నవంబర్ 7న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. అగ్ర నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో, ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రంలో దీక్షిత్ శెట్టి హీరోగా నటించాడు. రీసెంట్‌గా విడుదలైన ట్రైలర్ ప్రేమలోని సంక్లిష్టత, భావోద్వేగాలను అద్భుతంగా చూపుతూ ప్రేక్షకుల మనసులను దోచుకుంటోంది.

## ట్రాజెడీ క్వీన్ బయోపిక్‌లో కియారా



మహానటి సావిత్రి జీవితకథంతా సంఘర్షణే.. బాలీవుడ్ మహానటి మీనాకూమారి జీవితంలోనూ అంతటి సంఘర్షణ దాగుందన్న విషయం చాలామందికి తెలీదు. సావిత్రి కథలా మీనాకుమారి కథ కూడా విషాదాంతం. నక్షత్రమండలం నుంచి నేల రాలిన ధృవతారగా, ట్రాజెడీ క్వీన్‌గా మీనాకుమారిని అభివర్ణిస్తుంటారు ఉత్తరాది ప్రేక్షకులు. త్వరలోనే ఆమె కథ తెరకెక్కనున్నది. సిద్ధార్థ్ సి.మల్హోత్రా రూపొందించనున్న ఈ చిత్రానికి 'కమల్ ఔర్ మీనా' అనే పేరును కూడా ఖరారు చేశారు. ఇందులో మీనాకుమారిగా ఎవరు నటిస్తారు? అనే విషయంలో మాత్రం మొన్నటివరకూ స్పష్టత లేదు. తొలుత కృతి సనన్ పేరు బాగా వినిపించింది. తర్వాత కియారా అద్వానీ పేరు వెలుగులోకి వచ్చింది. కానీ అధికారికంగా మాత్రం ఎలాంటి కన్ఫర్మేషన్ లేదు. అయితే.. తాజాగా ఈ విషయంపై నటి కైరా అద్వానీ క్లారిటీ ఇచ్చారు. 'కమల్ ఔర్ మీనా'లో తానే మీనాకుమారి పాత్ర పోషిస్తున్నట్టు ఆమె అధికారికంగా వెల్లడించారు. మీనాకుమార్ భర్త కమల్ పాత్ర ఎవరు పోషిస్తారనేది ఇప్పుడు ఆసక్తికరమైన అంశం. స్టోరీతో సహా ప్రీప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.




## రవితేజతో మాస్‌గీతం

ఇటీవలే యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మాస జాతర' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చారు హీరో రవితేజ. ప్రస్తుతం ఆయన కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఓ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుపుకుంటున్నది. ఇందుకోసం ఓ ప్రత్యేకమైన సెట్‌ని తీర్చిదిద్దారు. నాయకానాయికలు రవితేజ, అషికా రంగనాథ్‌లపై ఈ గీతాన్ని తెరకెక్కిస్తున్నామని, శేఖర్ మాస్టర్ నృత్యరీతుల్ని సమకూర్చుతు న్నారని, హుషారెత్తించే మాస నంబర్‌గా ఆకట్టుకుంటుందని మేకర్స్ తెలిపారు. చాలా విరామం తర్వాత రవితేజ నటిస్తున్న ఫ్యామిలీ పేర్కొంది.

## ప్రేమకథల్లో ఇది మరో కోణం

'ఇందులో నా పాత్ర పేరు విక్రమ్. అనేక లేయర్లున్న పాత్ర ఇది. 'ఈ క్యారెక్టర్‌లో ఏదో నెగిటివిటీ ఉంది.. ఇతనో టాక్సిక్ బోయ్.' అనే ఇంప్రెషన్ ట్రైలర్ చూసిన వారికి కలుగుతుంది. అయితే.. ఈ పాత్ర చేసేటప్పుడు 'దీన్ని నెగిటివ్ క్యారెక్టర్‌గా ఫీలై చేయొద్దు..' అని క్లియర్‌గా చెప్పేవారు దర్శకుడు రాహుల్ రవీంద్రన్. ఇదో చిత్రమైన పాత్ర. నాది ఫిల్మ్ స్కూల్ బ్యాగ్రౌండ్ కాబట్టి తేలిగ్గా అర్థం చేసుకున్నా. పర్సనల్‌గా నాకు బాగా నచ్చిన స్క్రిప్ట్ ఇది.' అని హీరో దీక్షిత్ శెట్టి చెప్పారు. రష్మిక మందన్నా ప్రధాన పాత్రధారిగా రూపొందిన ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ 'ది గర్ల్ ఫ్రెండ్'. ఈ పాన్‌ఇండియా సినిమాలో దీక్షిత్ శెట్టి మేల్ లీడ్ పోషించారు.





## ఆ వార్తలను నమ్మొద్దు!



ఎన్టీఆర్, ప్రశాంత్‌నీల్ కాంబినేషన్‌లో 'డ్రాగన్' (టైటిల్ ఇంకా ఖరారు కాలేదు) చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. హైఇంటెన్సిటీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్న ఈ చిత్రంలో ఎన్టీఆర్ పాత్ర అత్యంత శక్తివంతంగా ఉంటుందని చెబుతున్నారు. మాఫియా నేపథ్య కథాంశమిదని సమాచారం. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. ఓ కీలకమైన షెడ్యూల్ కోసం చిత్రబృందం ఈ నెల రెండో వారంలో యూరప్‌కు పయనం కానుంది. తాజాగా ఈ సినిమాపై సోషల్‌మీడియాలో వస్తున్న ఓ రూమర్‌పై దర్శకుడు ప్రశాంత్‌నీల్ స్పష్టతనిచ్చారు. ఈ సినిమా నిడివి ఎక్కువ కావడంతో రెండో భాగాన్ని కూడా తీసే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని ప్రచారం జరుగుతున్నది. ప్రశాంత్‌నీల్ డైరెక్ట్ చేసిన 'కేజీఎఫ్' రెండు భాగాలుగా తెరకెక్కింది. 'సలార్' రెండో భాగం కూడా 'శౌర్యాంగపర్వం'గా రానుంది. ఈ నేపథ్యంలో 'డ్రాగన్' కూడా రెండు భాగాలుగా వస్తుందని రూమర్ మొదలైంది. ఈ వార్తలను ప్రశాంత్‌నీల్ టీమ్ ఖండించింది. సినిమాపై వస్తున్న ఊహాగానాలను నమ్మొద్దని, కేవలం ఒకే భాగంగా రానున్న శక్తివంతమైన కథ ఇదని పేర్కొంది. దాంతో రూమర్స్‌కు చెక్ పడినట్లయింది.



## వందో చిత్రంలో ముగ్గురు హీరోయిన్లు?

అగ్ర హీరో అక్కినేని నాగార్జున ప్రస్తుతం తన 100వ సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. తమిళ దర్శకుడు రా.కార్తీక్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఓ మినీ షెడ్యూల్‌ని కూడా పూర్తి చేశారని సమాచారం. ఇదిలావుంటే.. ఈ సినిమాలో నాగ్‌కు జోడీగా ముగ్గురు కథానాయికలు నటిస్తారట. వారిలో ఒకరుగా టబు ఇప్పటికే ఫైనల్ అయ్యారు. తాజాగా మరో హీరోయిన్ పాత్రకు సుస్మితాభట్‌ను ఖరారు చేసినట్టు తెలిసింది. మూడో కథానాయికగా ఓ స్టార్ హీరోయిన్‌ని ఎంపిక చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. పవర్‌ప్యాక్డ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉండబోతున్నదని, మునుపెన్నడూ చూడని కొత్త నాగార్జునను ఇందులో చూస్తారని చిత్రబృందం చెబుతున్నది. నాగచైతన్య, అఖిల్ కూడా ఇందులో ఓ కీలక పాత్రలు పోషించనున్న విషయం తెలిసిందే.

